## ప్రతిపక్షాలపై అక్రమ కేసులు

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య

సమావేశంలో మాట్లాడుతున్న సీతయ్య

తుంగతుర్తి, డిసెంబర్ 30: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకుల మీద అక్రమ కేసులు బనాయిస్తోందని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో మాయమాటలతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కులగణన పేరుతో, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల సంతాపం ప్రకటించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, గోపగాని శ్రీను, గోపగాని వెంకన్న, కొండగడుపుల వెంకటేశ్, నల్లబెల్లి వెంకటేశ్, సురేశ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ ఆర్డీఓపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కోదాడ రూరల్, డిసెంబర్ 30: మండలంలోని కూచిపూడి గ్రామ మహిళల పట్ల కోదాడ ఆర్డీఓ అవమానకరంగా మాట్లాడారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కూచిపూడికి చెందిన శెట్టి లక్ష్మి, రైతులు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ.. గ్రామంలోని సర్వే నంబర్ 225లో ఉన్న 9 ఎకరాల భూమి 1954 నుంచి కొందరు రైతుల స్వాధీనంలో ఉందని, పట్టా కూడా ఉందని తెలిపారు. కాగా, అది ప్రభుత్వ భూమి అంటూ గ్రామానికి చెందిన కొందరు అధికార పార్టీ నాయకులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. దీంతో తాసీల్దార్, సర్వేయర్‌పై ఈ నెల 23న కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. విచారణ నిమిత్తం వచ్చిన ఆర్డీఓ.. పట్టా భూమిలో చిన్న డబ్బా కొట్టు పెట్టుకొని జీవనం సాగిస్తున్న తమ వద్దకు వచ్చి ఇది ప్రభుత్వ భూమి అని, ఖాళీ చేయాలని భయభ్రాంతులకు గురి చేశారని, మహిళలతో అవమానకరంగా మాట్లాడారని ఆరోపించారు. ఈ విషయాన్ని మాజీ సర్పంచ్ సురేశ్‌కు తెలియజేయగా అక్కడకు వచ్చారని, ఆయనతోనూ ఆర్డీఓ అమర్యాదగా ప్రవర్తించారని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన వారిలో మాజీ సర్పంచ్ శెట్టి సురేశ్‌నాయడు, శెట్టి రమేశ్, ముత్యం సతీశ్, శెట్టి వెంకటనారాయణ, శెట్టి చంద్రయ్య, శెట్టి సత్యనారాయణ, శెట్టి గోపి, రాము, గోవింద, వెంకటేశ్వర్లు, గోవిందస్వామి, వీరయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, భాను తదితరులు ఉన్నారు.

## జిల్లా వ్యవసాయాధికారుల సంఘం అధ్యక్షుడికి సన్మానం

శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న అధికారులు తదితరులు

మఠంపల్లి, డిసెంబర్ 30: జిల్లా వ్యవసాయశాఖ అధికారుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మఠంపల్లి మండల వ్యవసాయశాఖ అధికారి బొలిశెట్టి శ్రీనివాస్‌ను సోమవారం మండలానికి చెందిన వ్యవసాయశాఖ సిబ్బంది, ఫర్టిలైజర్ షాపుల నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

మోతె, డిసెంబర్ 30: అనారోగ్యంతో మరణించిన మండల కేంద్రం మోతెకు చెందిన దోసపాటి లచ్చయ్య, దోసపాటి లింగయ్యల కుటుంబాలను బీఆర్ఎస్ నాయకులు, మోతె మాజీ ఎంపీటీసీ పగడాల విద్యావతివెంకట్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. వారికి బియ్యంతో పాటు వంట సామగ్రి వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లపల్లి ముత్తయ్య, ఇండ్ల వెంకటేశం, పెరమాళ్ల వెంకన్న, అండెం నారాయణ, నకిరికంటి మల్లయ్య, అయితబోయిన జగ్గయ్య, దోసపాటి రంగయ్య, దోసపాటి ఏసు, వీరబోయిన రామ్, మల్లు, దోసపాటి రాము, శ్రీను రెడ్డి, జిల్లపల్లి సుందర్, అయితబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

నేరేడుచర్ల, డిసెంబర్ 30: నేరేడుచర్లలోని శ్రీచైతన్య స్కూల్‌లో సోమవారం నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ మొదటి లెవెల్‌లో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ డి. సత్యనారాయణ తెలిపారు. ఒలింపియాడ్‌లో 3 నుంచి 9వ తరగతి విద్యార్థులు పాల్గొనగా గణిత విభాగంలో 42 మంది, సైన్స్‌లో 28, జనరల్ నాలెడ్జిలో 13, ఆంగ్లంలో 12 మంది, రీజనింగ్‌లో ఒకరు కలిపి మొత్తం 96 మంది ఫిబ్రవరి 2న జరగబోయే రెండో లెవెల్‌కి ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం సుధాకర్, ఆర్ఐ సుజిత, నాగేందర్, నాగేశ్వరరావు, డీన్ విజయకృష్ణ, శిరీష, నరేశ్, నళిని పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

చివ్వెంల, డిసెంబర్ 30: మండలంలోని గుంజలూరు గ్రామానికి చెందిన దారోజు జానకి రాములు జయంతి సందర్భంగా ఆయన కుమారుడు భాగ్యరాజు సోమవారం గ్రామంలోని హైస్కూల్ విద్యార్థులు 50 మందికి నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ మొల్గూరి సునీత, నిమ్మల వెంకన్న, దొనకొండ వీరయ్య, శ్రీను, పతరాజు రాము, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT : KAMAREDDY
H.M.O.P.No. 106 of 2022
Between:
Smt. Udayagiri @ Bandi Shruthi ...Petitioner
AND
Bandi Srikanth ...Respondent
To
Bandi Srikanth, S/o. Late Bandi Subbanna, aged about 43 years, Hindu, Occ: Manager at Spinning Mill at Yadhadhri District, R/o. H.No. 15/81-1, Langarabhavi, Adoni, Kurnool District-518 301.
Take notice that the petitioner has filed the above H.M.O.P. against you for Dissolving of marriage and the notices sent to you several times; same were un-served as unclaimed. The above case is posted on **22-01-2025** for your appearance in the above court. You hereby informed to appear in the above Court on **22-01-2025** at 10.30 am in person or through Advocate, failing which the matter will be heard and decided in exparte.
//By order of the Court//
**K.SHYAM GOPAL RAO, B.NARAYANA, Advocates**
Kamareddy, **Cell No: 9440345645.**

## 'అంగన్‌వాడీ టీచర్ల వేతనం రూ.18 వేలకు పెంచాలి'

పెన్‌పహాడ్, డిసెంబర్ 30: అంగన్‌వాడీ టీచర్ల వేతనం రూ.18 వేలకు పెంచాలని శ్రామిక మహిళా సంఘం కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని మాచారం గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వేసవిలో సెలవులు ఇవ్వాలని అన్నారు. ప్రతి నెల ఐదో తేదీలోపే వేతనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు దుర్గాదేవి, జయమ్మ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS
WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: దర్గపల్లి, మం: సర్గాపూర్.
సర్గాపూర్: 9182777626 | సర్గాపూర్: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | తొలుపునూర్: 9182777638

## పెద్దగట్టు జాతరకు సమన్వయంతో పనిచేయాలి

- శానిటేషన్, తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్


ప్రజావాణి దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, డిసెంబర్ 30: ఫిబ్రవరిలో జరిగే పెద్దగట్టు జాతర విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పెద్దగట్టు జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. భక్తుల కోసం 70 ఎకరాల స్థలం గుర్తించినట్లు తెలిపారు. జాతర ఏర్పాట్లను సూర్యాపేట ఆర్డీఓ పర్యవేక్షించాలని ఆదేశించారు. శానిటేషన్ సమస్య లేకుండా, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించేందుకు ఎక్కువ మంది సిబ్బందిని, ట్రాక్టర్లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అప్రోచ్ రోడ్లు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, అంబులెన్స్‌లు, మందులను అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌ఓకు సూచించారు. భద్రతా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని డీఎస్పీ రవికి సూచించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. లైటింగ్ ఏర్పాట్లు, కరెంట్ పోతే జనరేటర్ ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. జాతరలో ఏర్పాటు చేసే హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై నిఘా ఉంచాలన్నారు.

### అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

జిల్లాలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి నెలలో గురుకులాల ప్రవేశ పరీక్ష ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు దీనిపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌డీఓ అప్పారావు, డీఎఫ్‌ఓ సతీశ్, ఆర్డీఓ వేణుమాధవ్, డీఎస్పీ రవి తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను వెలికితీసేలా టాలెంట్ టెస్ట్‌లు

- ఎంఈఓ సలీంషరీఫ్

కోదాడ రూరల్: టాలెంట్ టెస్ట్ విజేతల బహుమతుల ప్రదానోత్సవంలో ఎంఈఓ సలీంషరీఫ్, ఉపాధ్యాయులు

కోదాడ రూరల్, డిసెంబర్ 30: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు టాలెంట్ టెస్ట్‌లు దోహదపడతాయని ఎంఈఓ ఎండీ. సలీంషరీఫ్ అన్నారు. సోమవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ విజేతలకు ఎంఈఓ బహుమతులను అందజేసి మాట్లాడారు. కాగా, ఇంగ్లీషు విభాగంలో ప్రథమ స్థానం కె.సాయిచైతన్య(కాపుగల్లు), ద్వితీయ వై.వినయ్ (కాపుగల్లు), తృతీయ ఆర్.యోగీశ్వర్(ద్వారకుంట), తెలుగు విభాగంలో ప్రథమ స్థానం సీహెచ్.శ్రావణి (కూచిపూడి), ద్వితీయ ఎస్.యమున(దోరకుంట), తృతీయ ఎండీ. ఫాసియా(దోరకుంట) సాధించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డి. మార్కండేయ, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, వీరబ్రహ్మాచారి, ముక్తర్, బడుగుల సైదులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: మండల కేంద్రంలోని హైస్కూల్‌లో సోమవారం నిర్వహించిన మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో హైస్కూల్ విద్యార్థులు జి.సాయి, ఎ.వైష్ణవి, పి.సోమేశ్, అదేవిధంగా జలాల్‌పురం హైస్కూల్‌కు చెందిన స్పందన ప్రతిభ చూపి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం దామెర శ్రీనివాస్ తెలిపారు.

## పాడి పరిశ్రమ ప్రోత్సాహానికి తక్కువ వడ్డీకి రుణాలు

రైతులకు చెక్కులను అందజేస్తున్న చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

కోదాడ టౌన్, డిసెంబర్ 30: పాడి పరిశ్రమ ప్రోత్సాహానికి తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నామని కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం పీఏసీఎస్ కార్యాలయంలో ఎనిమిది మంది రైతులకు పాడి గేదెల కొనుగోలు కోసం రూ.25 లక్షల రుణాల చెక్కులను అందజేసి మాట్లాడారు. రెండెకరాల పొలం ఉన్న రైతులకు నాటు కోళ్ల పెంపకం, గొర్రెలు కొనుగోలుకు 50 శాతం సబ్సిడీపై రుణాలు మంజూరు చేస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బుడిగం నరేశ్, డైరెక్టర్లు గుండపునేని ప్రభాకర్‌రావు, శెట్టి శ్రీనివాసరావు, వట్టే సీతారామయ్య, సీఈఓ మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మోతెలో రైతు అవగాహన సదస్సు

రైతులకు అవగాహన కల్పిస్తున్న అగ్రికల్చర్ విద్యార్థినులు

మోతె, డిసెంబర్ 30: గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్‌లోని లయోలా అకాడమీ బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థినులు సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో పాల్గొన్నారు. గ్రామీణ వ్యవసాయ విధానాలు, స్థితిగతులను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్తలు డి.ఆదర్శ్, సీహెచ్.నరేశ్ మాట్లాడుతూ.. విద్యార్థినులు రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గాలను గ్రామ పటం చిత్రాల రూపంలో ప్రదర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఓ అరుణ, ఏఈఓ వినోద్, రైతులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

- బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సంపత్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 30: ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్‌నాయుడు డిమాండ్ చేశారు. జనవరి 8న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌లో నిర్వహించనున్న బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభ వాల్ పోస్టర్‌ను సోమవారం జిల్లా కేంద్రంలోని సాయి గౌతమి కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల చదువులు పూర్తయినా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు రాక కళాశాలలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ధరావత్ సుహాసిని, ధరావత్ అఖిల, సింధు, శ్రావ్య, కావేరి, వెన్నెల, సిరి తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

నడిగూడెం, డిసెంబర్ 30: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో రూ.3 కోట్లకు పైగా నిధులతో చేపట్టిన ఉపాధి పనుల నివేదికలను వినిపించారు. అనంతరం ఏపీడీ శిరీష మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, అడిగిన వారికి పని కల్పించాలని సూచించారు. ఏపీఎం ఆశారాణి, ఎంపీడీఓ ఇమామ్, ఎంపీఓ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## కోదాడ మార్కెట్ చైర్‌పర్సన్‌గా తిరుపమ్మ

తిరుపమ్మ

కోదాడ, డిసెంబర్ 30: కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా నడిగూడెం మండలానికి చెందిన ఏపూరి తిరుపమ్మ, వైస్ చైర్మన్‌గా కోదాడకు చెందిన ఎస్‌కే.బషీర్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తమ నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి తదితరులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## 'ప్రభుత్వం గ్యారెంటీలను అమలు చేయాలి'

నేరేడుచర్ల, డిసెంబర్ 30: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా పలు హామీల ఊసే ఎత్తడం లేదని పేర్కొన్నారు. హామీలను నెరవేర్చకపోతే బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## నేడు 'రైతు నేస్తం'

మునగాల, డిసెంబర్ 30: మండల కేంద్రంలోని రైతు వేదికలో నేడు నిర్వహించనున్న రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఓ బుంగ రాజు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టగొడుగుల పెంపకం, రైతులు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు.

## 'ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయాలి'

కోదాడ టౌన్, డిసెంబర్ 30: ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ఇన్‌ఛార్జి భూక్య ప్రభుదేవా అన్నారు. సోమవారం పట్టణంలోని కేఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, విద్యార్థులకు సరిపడా అధ్యాపక బృందాన్ని నియమించాలని, కళాశాలలో మౌలిక సదుపాయాలను సమకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి, సురేశ్, అజయ్, సతీశ్, నవీన్, అఖిల్ పాల్గొన్నారు.

## నర్సరీ పరిశీలన

అర్వపల్లి, డిసెంబర్ 30: మండల కేంద్రం అర్వపల్లిలోని వన నర్సరీని ఎంపీఓ గోపి సోమవారం పరిశీలించారు. సంచుల్లో మట్టి నింపి ఉంచడంతో వెంటనే విత్తనాలు నాటాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. ఎంపీఓ వెంట పంచాయతీ కార్యదర్శి నవీన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

కొండాపురం గ్రామంలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ, అధికారులు

చిలుకూరు, డిసెంబర్ 30: మండలంలోని కొండాపురం గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ సోమవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సబ్‌స్టేషన్‌కు 30 గుంటల ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ ధ్రువకుమార్, ఆర్ఐ మంత్రిప్రగడ సీతయ్య, పల్లా రంగయ్య, బుడిగెం లింగయ్య, వేనేపల్లి ఉపేందర్, మేరిగ ఉపేందర్, గ్రామ కార్యదర్శి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## 'న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి'

తుంగతుర్తి, డిసెంబర్ 30: నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ శ్రీను నాయక్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వేడుకల పేరుతో ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డిసెంబర్ 31న రాత్రి పటిష్ట బందోబస్తుతో పాటు పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నాగారం: న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నామని నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రఘువీర్‌రెడ్డి, ఎస్ఐ ఐలయ్య తెలిపారు.

తిరుమలగిరి: నూతన సంవత్సర వేడుకల పేరుతో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సురేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

చివ్వెంల: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అదనపు భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఐ మహేశ్వర్ తెలిపారు. 12.30 గంటల తర్వాత వేడుకలు నిర్వహిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## 'సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి'

అవగాహన కల్పిస్తున్న పోలీసు సిబ్బంది

పెన్‌పహాడ్, డిసెంబర్ 30: సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ యాదగిరి సూచించారు. సోమవారం దోసపహాడ్ గ్రామంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థినులకు పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. వ్యక్తిగత వివరాలను అపరిచితులకు తెలపొద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైన బాధితులు 1930 టోల్ ఫ్రీ నంబర్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమావత్ ఆదిలక్ష్మి, పెన్‌పహాడ్ పీఎస్ సిబ్బంది మచ్చ ప్రవీణ్, రవి, శ్రీనివాస్, కళాబృందం సభ్యులు గోపయ్య, గురులింగం, కృష్ణ, నాగార్జున పాల్గొన్నారు.

## 'టీఎంఎఫ్ బలోపేతానికి పాటుపడాలి'

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 30: తెలంగాణ మాదిగ ఫెడరేషన్(టీఎంఎఫ్) బలోపేతానికి ప్రతి మాదిగ పాటుపడాలని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పాలడుగు పరుశరామ్ మాదిగ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగల అభివృద్ధికి టీఎంఎఫ్ కృషి చేస్తుందన్నారు. డప్పు, చెప్పు కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం టీఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లాకు చెందిన దైద సాగర్, టీఎంఎఫ్ పట్టణ అధ్యక్షుడిగా పిడమర్తి ఉపేందర్, జిల్లా అధికార ప్రతినిధిగా పోలెపాక నవీన్‌కుమార్‌ను ఎంపిక చేసి నియామకపత్రం అందజేశారు. టీఎంఎఫ్ పట్టణ ప్రధాన కార్యదర్శి బొడ్డు దుర్గయ్య, ప్రవీణ్, నాగయ్య మాదిగ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

మఠంపల్లి, డిసెంబర్ 30: మండలంలోని వర్ధాపురం పాఠశాల విద్యార్థిని బానావత్ మల్లీశ్వరి సీఎం కప్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ మామిడి వీరస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన మల్లీశ్వరిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. మల్లీశ్వరి ఎంపికపై ఎంఈఓ వెంకటాచారి, ఉపాధ్యాయులు ఎస్.వెంకటేశ్వరరావు, ఉపేందర్, రాజు, నరేశ్, సతీశ్, ముక్కంటి, బాలరెడ్డి, సీతారాంరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

- బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస నాయక్